# ఆడపిల్లలు భారం కాదు.. భవితకు సోపానం

## యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆడపిల్లలు భారం కాదు. భవితకు సోపానమని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా మహిళా,శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం, అలాగే బేటీ బచావో - బేటీ పడావో పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. డీసీపీ తో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ గంగాధర్ జ్యోతి ప్రజ్వలన గావించి, మిషన్ శక్తి - సామర్థ్య (మహిళా సాధికారత కేంద్రం) పోస్టర్లను ఆవిష్కరించి,జాతీయ బాలికా దినోత్సవ నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రథమంగా జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలికలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను అధిగమించి, జీవితంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. భ్రూణ హత్యల నిర్మూలనకు పుట్టిన ఆడబిడ్డకు రక్షణ కల్పించేందుకు పీసీపీఎన్డీటీ యాక్ట్ ఉందని, ఎవరైనా సరే లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ బాలికల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఆడపిల్లకు మెరుగైన విద్యను అందించటం కోసం కేజీబీవీలు ఉన్నాయని అన్నారు. అదే విధంగా బాలికల రక్షణార్థం బాల కార్మిక చట్టం, పోక్సో యాక్ట్, బాల్య వివాహాల నిషేధ చట్టం, వరకట్న నిషేధ చట్టం, గృహ హింస చట్టం ఉందని, ఒకవేళ ఎవరైనా ఈ చట్టాలను అతిక్రమిస్తే జామీను లేకుండా క్రిమినల్ కేసులు నమోదవుతాయని, పని ప్రదేశంలో మహిళలు లైగింక వేధింపులకు గురికాకుండా మహిళా సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా పనిచేసే చోట మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మహిళలు (లేదా) బాలికలకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు ఈ సఖి కేంద్రాలు కృషి చేస్తున్నాయని, ఏదైనా సమస్య ఉంటే 1098 సహాయక నంబర్ లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

తల్లిదండ్రులు బాలలను, బాలికలను సమనత్వంతో చూడాలని, ఆడపిల్లల చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మాన్పించవద్దని, వారికి ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించి, గొప్ప స్థానంలో నిలబెట్టాలని కోరారు. అనంతరం డీసీపీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ.. ఆడపిల్లలు శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు ఎవరెస్ట్ శిఖరాన్ని కూడా అధిరోహిస్తున్నారని అన్నారు.

ఆడపిల్లలు పట్టుదలతో చదువుకొని ఉన్నతంగా ఎదగాలని, ఎవరిపై కూడా ఆధార పడకుండా ఆర్థిక స్వతంత్రత కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం జాతీయ బాలికల దినోత్సవం నేపథ్యంలో వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన, ఆటల పోటీలు, తదితరాల్లో పాల్గొని, గెలిచిన విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు. అంతకుముందు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు, పాడిన పాటలు, పద్యాలు, ఇచ్చిన సందేశాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె నరసింహారావు మాట్లాడుతూ ఆడపిల్లలని పుట్టనిద్దాం బతకనిద్దాం. ఎదగనిద్దాం. చదువునిద్దాం అనే నినాదంతో పనిచేయాలని సంక్షేమ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జెడ్పి సీఈవో శోభారాణి, డీపీఓ సునంద. జిల్లా ఆశా ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీణ. సత్యవతి. సీడీపీఓలు , ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.



## మెటుపల్లి లో ఘనంగా భారతరత్న కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు

జగిత్యాల్ జిల్లా మెటుపల్లి పట్టణంలోనీ నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘ భవనంలో శుక్రవారం భారతరత్న కర్పూరి ఠాకూర్ జయంతి సందర్భంగా సంఘ భవనంలోనీ అధ్యక్షులు ముత్యాల రమేష్,పగడాల మహేష్,ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యుల సమక్షంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అధ్యక్షులు ముత్యాల రమేష్ మాట్లాడుతూ.................... నాయీ బ్రాహ్మణుడు అయినటు వంటి బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ చేసిన సేవలు ఎంతో గణనీయమని వారు చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం వారికి భారతరత్న బిరుదు ఇవ్వడం మాకు గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్యాల రమేష్,పగడాల మహేష్,నడికుడ పెద్ద సాయన్న, వెల్లుల్ల సతీష్,చిట్యాల సత్యనారాయణ,నడికుడ నడిపి సాయన్న,పసునూరి ఆనంద్, చింతకుంట రాజ గంగారం,కొదురుపాక నడిపి ముత్తయ్య,కథల పురం కుదురుపాక శంకర్,నవీన్,వెల్లుల్ల నవీన్,తంగళ్ళపల్లి భూమయ్య,చిట్యాల శంకర్ మద్దూరి బాలగంగాధర్ రాచకొండ లక్ష్మణ్ చింతకుంట రవి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## హాస్పటల్‌కు వచ్చే పేషెంట్లకు వైద్యాధికారులు, సిబ్బంది నాణ్యమైన వైద్యం అందించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- హాస్పటల్ కు వచ్చే పేషెంట్లకు వైద్యాధికారులు, సిబ్బంది నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం రోజు గుండాల మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు. ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని వివరాలు అడిగారు. ప్రసావాల సంఖ్య పెంచాలన్నారు. ల్యాబ్ టెస్టుల కోసం టీ హబ్ కి పంపించడం జరుగుతుందని కలెక్టర్ కి తెలిపారు. యూ నాని డాక్టర్ తో మాట్లాడి, మందులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి డ్రోన్ పని తనాన్ని పరిశీలించారు. డ్రోన్ సహాయం తో టి. బి అనుమానితుల నుంచి రక్త నమూనాలను సేకరించి డ్రోన్ ద్వారా బీబీ నగర్ ఎయిమ్స్ పంపడం జరుగుతుందని తెలిపారు. శాంపిల్స్ ను త్వరగా ఆసుపత్రికి చేర్చడం ద్వారా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులకు సకాలంలో వైద్యం, మందులు అందజేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, వైద్యాధికారి హైమావతి, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమారును ఓదార్చిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి) :- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోత్నక్ ప్రమోద్ సతీమని ఇటీవల మృతిచెందగా శుక్రవారంరోజు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. భువనగిరి జిల్లా కేంద్రంలోని వారి నివాసంలో వారి చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేద్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, టీపీసీసీ %ంఎ% సెల్ కన్వీనర్ బాలయ్య, మాజీ కౌన్సిలర్ నర్సింహా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిళ్లపాటి సురేందర్ రెడ్డి, నూక కిరణ్, అడ్వకేట్ యుగంధర్, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, నాయకులు అత్తార్, హెరెకర్ శ్రీను ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## ఆరపేట ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాలలో బాలికల దినోత్సవ సంబరాలు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 24: బాలికలు కష్టపడి చదివి ఆరపేట ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాల ఉద్యోగాలు పొందాలి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు బాలికల దినోత్సవం సందర్భంగా మెటుపల్లి పట్టణంలోనీ ఆరపేట ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాలలో మండల్ లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ.... మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే గార్లు దేశంలో అట్టడుగు వర్గాలకు చదువు చెప్పటం వల్లనే ఈరోజు అందరూ ఉన్నత స్థాయిలో ఉన్నారని బాలికలు కష్టపడి చదివి ఉద్యోగాలు పొందాలని గురువులు చెప్పినట్టు క్రమశిక్షణ తో ఉండాలని బాలికలకు పలు చట్టాల గురించి క్లుప్తంగా వివరించి చెప్పారు. రెసిడెన్షియల్ కాలేజీ విద్యార్థులు పలు సంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు. దేశంలో ఎక్కువ మొత్తంలో మహిళలు జడ్జీలు,డాక్టర్లు న్యాయవాదులు అనేక ప్రభుత్వ రంగాలలో ఉద్యోగాలు చేపట్టుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెటుపల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి,సీఐ నిరంజన్ రెడ్డి,ఇంచార్జి ప్రిన్సిపాల్ పావని, న్యాయవాదులు వేణుగోపాల్,స్రవంతి,వెంకట నరసయ్య,వెంకట స్వామి, రాజేందర్, శేఖర్,నరసయ్య,మన్నే గంగాధర్,భూషణ్,ఎస్సై కిరణ్,లెక్చరర్లు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు

ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టీ ( వాయిస్ టుడే) : జిల్లా ఎస్పీ శ్రీ.శ్రీనివాస్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు శ్రీ . ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ గారి పర్యవేక్షణలో కాగజ్ నగర్ డివిజన్ పరిధిలో ZPPS హై స్కూల్ sirpur Tలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది కాగాజ్ నగర్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సునిత గారు మాట్లాడుతూ, మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్.మరియు బ్యాడ్ టచ్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. షీ టీం కాగాజ్ నగర్ ఫోన్ నంబర్ 8712670565 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ , సదాశివుడు మరియు సిబ్బంది షీ టీం సభ్యులు సునీత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జైనూర్ పోలీస్ స్టేషన్‌లో యువతీ మిస్సింగ్



ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ వాయిస్ టుడే :యువతి అదృశ్యమైన సంఘటన జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శుక్రవారం జైనూర్ ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం...జైనూర్ మండలం శివనూర్ గ్రామానికి చెందిన యువతి శిల్పా (20) భద్రాచలంలోని పాల్వంచ ప్రవేట్ కళాశాలలో బిటెక్ 2%అఎ ఎమ్మతీ% చదువుతోంది. సంక్రాంతి పండుగ సెలవలు కావడంతో శివనూరు గ్రామంలోని తన ఇంటికి వచ్చింది. ఈ నెల 20వ తేదీ ఉదయం 9:30 గంటల సమయంలో పాల్వంచ కళాశాలకు వెళ్తానని ఇంటి నుండి అటో లో జైనూర్ కు వెళ్లిపోయింది. ఉదయం 11:30గంటలకు యువతి తండ్రి పవార్ సుభాష్ తన కూతురు శిల్పా కు ఫోన్ చేయగా నేను బస్సులో ఉన్నాను నాన్న బస్సులో జనాలు ఎక్కువగా ఉన్నారు.నేను తర్వాత ఫోన్ చేస్తా అని చెప్పి స్విచ్ అఫ్ చేసుకుంది. మళ్లీ మధ్యాహ్నం యువతీ తండ్రి ఫోన్ చేసే సరికి స్విచ్ వచ్చింది. దీంతో అతని మేనల్లుడు జాదవ్ ప్రదీప్ కు ఫోన్ చేస్తే అతని ఫోన్ కూడ స్విచ్ ఆఫ్ వచ్చింది. మేనల్లుడు ప్రదీప్ కూడా ఇంటి నుండి నగదు తీసుకొని వెళ్ళినాడు. కుటుంబీకులు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోయింది. బంధువులను ఆరా తీసినా ఆమె జాడ కనిపించలేదు. దీంతో శుక్రవారం యువతి తండ్రి పవార్ సుభాష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు.




## డ్రైవర్స్ డే సందర్భంగా ఆర్.టి.సి డిపో ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ లో ఎ.డిఎస్పి రాములు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 24: సురక్షితంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని మెటుపల్లి డిఎస్పి రాములు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా మెటుపల్లి లో ఆర్.టి.సి డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రైవర్స్ డే కార్యక్రమానికి హాజరైన డిఎస్పీ ఎ రాములు ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి పలువురు డ్రైవర్లకు పువ్వులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెటుపల్లి బస్ డిపో మేనేజర్ దేవరాజ్ మాట్లాడుతూ.....జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో బాగంగా డ్రైవర్స్ డే నిర్వహించి డ్రైవర్లకు ప్రమాదాలపై అవగాహన కల్పించామని తెలిపారు. డ్రైవర్లు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని చూచించారు. ప్రయాణికులను సురక్షితంగా తీసుకువెళ్లడంలో డ్రైవర్లది ప్రధాన పాత్ర అని తెలిపారు. డ్రైవర్లు అప్రమత్తంగా ఉంటే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చునని చెప్పారు. ఆర్.టి.సి లో నిష్ణాతులైన డ్రైవర్లు ఉన్నారని ప్రయివేటు వాహనాలలో ప్రయాణం కంటే ప్రభుత్వ వాహనాలలో ప్రయాణం సురక్షితం అని తెలిపారు. విద్యార్థులకు వారింట్లో వారు బంధువులకు పట్టణ ప్రజలకు తెలియజేయాలని బస్ లు మువ్ అయే క్రమంలో ఎవరు బస్సులో ఎక్కకుండా చూడాలని బస్సు ఆగినా తర్వాతే ఎక్కాలని అన్నారు. ప్రమాదాలు నివారించడానికి ఆర్.టి.సి ఆధ్వర్యంలో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.



## విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలి

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరిగుట్టకు చెందిన ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్య సూచించిన 90 రోజుల ప్రణాళిక ప్రకారం మరియు యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి మేడం ఆదేశాలను పాటిస్తూ విద్యార్థులను వారి యొక్క విజ్ఞాన సామర్థ్యాలను అనుసరించి ప్రతి ఒక్క విద్యార్థి పైన ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది అలాగే చదువులో వెనుకబడినటువంటి విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి మెటీరియల్ తయారు చేయడం జరిగింది. అలాగే విద్యార్థులు రోజు కళాశాలకు హాజరు అయ్యేటట్లు చూస్తూ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి తల్లిదండ్రులకు విద్యార్థులను రోజు కళాశాలకు పంపే విధంగా చొరవ తీసుకోవాలని సూచించడం జరిగింది. అలాగే ఎవరైతే కళాశాలకు హాజరు కానటువంటి విద్యార్థుల యొక్క ఇంటికి వెళ్లి వాళ్ల సమస్యల గురించి తెలుసుకొని విద్యార్థులు కచ్చితంగా కళాశాలకు హాజరయ్యి ఇంటర్మీడియట్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేస్తున్నారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షలు అంటే భయం పోగొట్టి మానసిక ఒత్తిడి జయించడానికి హెల్ప్ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. అలాగే యాదగిరిగుట్ట మండలంలో గల ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలను సందర్శించి 10వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు కళాశాల గురించి కళాశాలలో గల మౌలిక సదుపాయాల గురించి తెలియజేస్తూ వచ్చే విద్యా సంవత్సరానికి కళాశాలలో అడ్మిషన్స్ పెంచే విధంగా కృషి చేస్తున్నారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ %ూ%.మంజుల మేడం విద్యార్థులు ఇంటర్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించడానికి అధ్యాపకులకు రోజు సూచనలు చేస్తూ విద్యార్థుల యొక్క విద్య గురించి కృషి చేస్తున్నారు.



## జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా షెల్టర్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు

మక్తల్ జనవరి 24 వాయిస్ టుడే ప్రతినిధిబీ ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ అడ్వకేట్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ఉచిత విద్యా నిర్బంధ హక్కు చట్టం - 2009 (RTE-2009) అనేది 4 ఆగస్టు 2009న రూపొందించబడిన భారత పార్లమెంటు చట్టం, ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21Aలో ఉంది. భారతదేశంలోని 6 నుండి 14 సంవత్సరాలు గల పిల్లకు ఉచిత నిర్బంధ విద్యను అందించడమే ఈ చట్టం ఉద్దేశ్యం.మరియు బాలల హక్కులు, బాల్య వివాహ నిషేధ చట్టం, మరియు ఆడ శిశువు హత్యను ఆపే చట్టం పి.యన్.డి.టి. చట్టం. మరియు ముఖ్యంగా ఉచిత న్యాయ సహాయము గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సూర్య ప్రకాష్, సురేందర్,ప్రధానోపాధ్యాయులు శ్రీ నాగేశ్వరయ్య సీనియర్ ఉపాధ్యాయులు ప్రసన్న, రేణుక, సుభాషిణి, పరంజ్యోతి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పై నుండి పడి యువకుడు మృతి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జనవరి 24 : (జడ్చర్ల )నవాబుపేట్ మండల్ కొల్లూరు గ్రామానికి చెందిన పిట్లం నిరంజన్ వయసు 32 సంవత్సరాలు సోమవారం రాత్రి 10 గంటల సమయంలో నవాబుపేట్ కి తన భార్య పిల్లల దగ్గరికి వస్తుండగా చౌదూరు గేట్ మద్య మార్గంలో ద్విచక్ర వాహనంపై రోడ్డు మార్గంలో అదుపుతప్పి కిందపడి నిరంజన్ కు తలకు నడుముకు గాయాలు కావడంతో మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పేషెంట్ కండిషన్ పరిశీలించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మరణించాడని అక్కడి వైద్యులు కుటుంబాలకు సభ్యులకు తెలిపారు. నిరంజన్ తండ్రి పిట్టల వెంకటయ్య నిరంజన్ మృతిపై తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై విక్రమ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.